ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 01 మే, 2025 | పేజీలు : 08

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. బుధవారం భూపాలపల్లి మండలం మోరం చపల్లి, పెద్దకుంటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా అతిథిగా హాజరై ప్రారంభించారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ఈ

# ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలి

### ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల భారీ శాంతి ర్యాలీ

### తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ద్వారా కేంద్రానికి ప్రజా సంఘాల వినతి



**ప్రజాపక్షం/వాజేడు:** గత 10 సంవత్సరాలుగా మధ్య భారతదేశంలోని ఆదివాసులపై దాడులు చేస్తూ నక్సలైట్ల అణచివేత పేరుతో ఆదివాసీ ప్రజలను అణచి వేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత సంవత్సర కాలం నుండి ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న మారణ కాండను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ, దళిత, ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భారీ శాంతి ర్యాలీ చేసిన అనంతరం ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి, జైసింగ్ రాథోడ్, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, సాయిని నరేందర్, పోరిక ఉదయ్ సింగ్ నాయక్, ముంజాల బిక్షపతి, వట్టం ఉపేందర్, బొట్ల బిక్షపతి లు తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన వినతి పత్రంలో ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులపై దాడుల పేరుతో మధ్య భారతదేశంలోని ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించి వేలాది మంది అమాయక ఆదివాసీలను చంపేశారని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ పేరుతో మార్చి 2026 వరకు మావోయిస్టులను అంతమొందిస్తామని ప్రకటించి ఆదివాసీలపై మారణహోమాన్ని కొనసాగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. భారతదేశాన్ని ఇతర దేశాల నుండి రక్షించడానికి నియమించబడిన మిలటరీని స్వంత ప్రజలను చంపడానికి ఉపయోగించడం కేంద్ర ప్రభుత్వ హేయమైన చర్య అని అన్నారు. మధ్య భారతంలోని కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకొని మావోస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చేయవలసిన శాంతి చర్చలకు రాష్ట్ర మంత్రి సీతక్క చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా కేంద్రం డిఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నిండి ప్రారంభమైన శాంతి ర్యాలీకి ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆదివాసులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో కగార్ హటావో బస్తర్ బచావో, ఆదివాసీ బచావో కగార్ హటావో, శాంతి చర్చలు జరపాలి, ఆదివాసీలను కాపాడాలని, సహజ వనరులను కాపాడాలని, భారత్ లో శాంతిని నెలకొల్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజారపు భాస్కర్, పాయం అనిత, కొమరం సమంత, గంటమూరి భాగ్యలక్ష్మి, ఆలం కిషోర్, ధబ్బకట్ల శ్రీకాంత్, కొప్పుల రవి, లకావత్ కరుణాకర్, సమ్మయ్య రాథోడ్, శంకర్ నాయక్, పాలకుర్తి పాపయ్య, లచ్చు పటేల్, గట్ల రాజయ్య, సిద్ధబోయిన శ్రీకాంత్, పాలకుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పథకాల అమలు తీరుపై ప్రజల్లో అసంతృప్తి

### సంక్షేమ పథకాలపై ప్రభుత్వం అఖిలపక్ష మీటింగ్ పెట్టాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రజా, రైతు సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఆయన మీడియా తో మాట్లాడారు. అర్హులైన రైతులకు రూ. 2లక్షలపైన రుణాలను కట్టించి రుణమాఫీ చేయాలని కోరారు. గత కెసిఆర్ ప్రభుత్వం గుట్టలు, వెంచర్లు, వ్యవసాయేతర భూములకు రైతుబంధు ఇచ్చి ప్రజాధనం వృధాచేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా అందించాలన్నారు. ఇప్పటికి 4ఎకరాలకు మాత్రమే రైతు భరోసా అందిందని, మిగిలిన రైతులు రైతుభరోసా కోసం ఎదిరి చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. రైతుభరోసా అందించడంలో ప్రభుత్వ విఫలమైందని, రెండు పసళ్లు పోయిన ఇంతవరకు రైతుభరోసా ఇవ్వలేదని విమర్శించారు. ఇక ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలల్లో లబ్ధిదారులు ఉంటే సింగిల్ డిజిట్‌లో మాత్రమే లబ్ధిదారులను ఎంపికచేయడం పట్ల ప్రజా వ్యతిరేకత వస్తుందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చేసినట్లు ఫేజ్ వన్, టూ, త్రీ పద్ధతిలో ఎంపిక చేసి అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు తీసుకొని పథకం పారదర్శకంగా అమలు జరిగేలా చూడాలన్నారు. అంతకుముందు స్వాతంత్ర్య సమరయోధుడు బొజ్జపురి వెంకటయ్యను ముల్కనూర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి కలిసారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

### సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసి కార్మికులు చేసిన పోరాటంలో భాగంగా వారికి మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న నేపథ్యంలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మహ బూబాబాద్ జిల్లా కోర్టుకు సిపిఐ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాలపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఆర్టీసి కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే అక్రమంగా కార్మికులు, వారికి మద్దతుగా నిలిచిన సిపిఐ శ్రేణులపై కేసులు పెట్టారన్నారు. ఆర్టీసి ఉద్యమంలో అనేక మంది కార్మికులు మరణించినా నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎటువంటి స్పందన లేదని, పైగా కార్మికులపై, మద్దతుదారులపైన అక్రమ కేసులు పెట్టారని ఆయన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిపై విమర్శలు చేశారు. దశలవారీ ఆందోళన నిర్వహించి ఆర్టీసి హక్కుల సాధించుకున్నామన్నారు. ఆనాటి నుంచి నేటి వరకూ ఆర్టీసి కేసులో కోర్టు చుట్టూ తిరుగుతూనే ఉన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్టీసి కార్మికులు, సిపిఐ శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అజయ్‌సారథిరెడ్డి కోరారు. కోర్టకు హాజరైన వారిలో సిపిఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి , ఎండి మహమూద్, మంద శంకర్, జలగం ప్రవీణ్, మిర్యాల మల్లికార్జున్, ఎండి షంషీర్, ఎర్రోజు పద్మ, షరీఫ్ తదితరులు ఉన్నారు.

# అంకితభావం సేవలతోనే శాశ్వత గుర్తింపు

### జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** నిబద్ధత, అంకిత భావంతో పనిచేసిన పోలీసుల సేవలకు శాశ్వత గుర్తింపు ఉంటుందని మహబూబాబాద్ జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. జిల్లా పోలీసు శాఖలో అమూల్యమైన సేవలు అందించి పదవీ విరమణ చేసి పలువురు అధికారులకు గురువారం ఎస్‌పి శాలువాలతో ఘనంగా సన్మానినంచారు. ఈ సందర్భంగా జరిగిన పదవీవిరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసు శాకలో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు భద్రత కల్పిస్తూ పదవీ విరమణ పొందిన అధికారులు తమ జీవితంలో ముఖ్యమైన భాగాన్ని పోలీసు శాఖకు అంకితం చేశారన్నారు. వారి కృషి నిబద్దత, సేవాభావం ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ భూక్య కిషన్, కొత్తగూడ ఏఎస్ఐ సోమా కుమారస్వామి, గంగారం హెడ్ కానిస్టేబుల్ స్వర్ణపాక పాపయ్య, డిసిఆర్‌బి ఏఎస్ఐ మహమ్మద్ అహ్మద్, మహబూబాబాద్ రూరల్ ఏఎస్ఐ పెద్దిరెడ్డిరమేష్ తదితరులు పదవీ విరమణ పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు తిరుపతిరావు, గంద్రతి మోహన్, విజయ్ ప్రతాప్, సిఐలు నరేందర్, సరవయ్య, సత్యనారాయణ, ఆర్ఐలు నాగేశ్వరావు, అనిల్ ఇతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేత మొక్క నాటించిన వన ప్రేమికుడు



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రంలో రైతు వేదికలో గురువారం భూభారతి పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన సందర్భంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో సమావేశ మందిరానికి సమీపంలో రావి మొక్కను జిల్లా కలెక్టర్ సత్య శారదతో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మో రావి మొక్కను నాటించారు. కార్యక్రమంలో నర్సంపేట్ ఆర్డీఓ ఉమారాణి, తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏడిఏ దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

# బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



ప్రజాపక్షం/వరంగల్ : బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మహాత్మా బసవేశ్వర 892 జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టరేట్ లో బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశారని, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన కృషిసమాజం మరువలేనిదని తెలిపారు. లింగ వివక్షతను సమూలంగా వ్యతి రేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్ప లత, డిఆర్డీఓ కౌసల్యాదేవి, తదితరులుపాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1న మేడే ను ఊరూర వాడ వాడల అరుణ పతాకాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని, శ్రామిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడేందుకు ప్రతిన బూనాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. 139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు జరిపిన పోరాటంలో రక్త తర్పణ చేసి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలతో స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా, మనదేశంలో కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి ఎన్నెన్నో హక్కులను సాధించిందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నేటి పాలకులు కాల రాస్తున్నారని, పెట్టుబడిదారీ దోపిడీ వర్గాలకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రయోజనాలకు భంగం కలిగించే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు.



ప్రజాపక్షం/ నర్సంపేట : కార్మిక, శ్రామిక జీవులు అత్యంత ఉత్సాహకరమైన వాతావరణంలో మేడే దినోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారని, ఈ మేడే దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఎర్రజెండాలను ఎగురవేసి డివిజన్లోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ఎంసిపిఐ(యూ) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేట లోని పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా శ్రామిక లోకాన్ని ఐక్యం చేయడానికి, ప్రకృతి సంపదపై ప్రజలకు సమాన హక్కులు దక్కేవరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో ఏఐసిటి యు జిల్లా అధ్యక్షులు ఎం.డి. మాశుక్, సదానందం, అల్లి సాహెబ్, పేర బోయిన ఐలోని, వెంకటయ్య తదితరులుపాల్గొన్నారు.

# నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇవ్వా లని, పేదల కాలనీలో కనీస సదుపాయాలు కల్పనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని, పట్టణంలో పేదలు నివసించే కాలనీలకు ప్రత్యేక నిధులు కేటాయించి, కనీస వసతులు



ఏర్పా టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి, పట్టణ నాయకులు ముప్పారపు రాజేందర్, బైరబోయిన నర్సయ్య తదితరులుపాల్గొన్నారు.

# గుడిసెవాసుల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/ నర్సంపేట : గుడిసె వాసుల సమస్యలను పరిష్కరించాలని దళితరత్న, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కల్లెపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ అన్నారు. నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు అంబేద్కర్ గరీబ్ బస్తీలో 5వ ధర్మయుద్ధ మహాసభను బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తీలో నిలువనీడలేని గుడిసెలు వేసుకోని జీవిస్తున్నారన్నారు. ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు అగ్రకుల నిరుపేదలతో నర్సంపేట టౌన్ వరంగల్ రోడ్ 813 సర్వే నెంబర్లు 2021 ఏప్రిల్ 30న గుడిసెలు ఏర్పాటు చేసుకున్నట్లు వారికి, కరెంట్, ఇంటి నెంబరు, రోడ్డు సౌకర్యం,నీళ్ల సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ఈకార్యక్రమంలో తడుగులవిజయ్, డిబిఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు అందే రవి, యాకుబ్, బాబు, రమేష్, వీరేశం, సుధాకర్, మాలతి, జయ, శారద పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పిసిసి సభ్యులు పెండెం రామానంద్



ప్రజాపక్షం/నర్సంపేట:నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన విఘ్నేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రారంభించారు. నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అజ్మీర మేఘ్య నాయక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, రైతులు,పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రావుల





ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకాని పేటలో ఐకేపీ మహిళా సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రెడ్లవాడ పిఏసిఎస్ చెర్మన్ జలగం సంపత్ రావులు ప్రారంభించారు. హరీష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు అదనంగా పొందాలన్నారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఆవుల శ్రీనివాస్, సాయి కృష్ణ, నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గ్రామ మాజీ సర్పంచ్ ఎడపకం ప్రకాశం , కొమ్ము కార్తీక్ కోరుకొండ సోమయ్య కోరుకొండ యాకయ్య, టీవిస్ డైరెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/నర్సంపేట: నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట తహసీల్దార్ రాజేష్, మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్, ఏవో కృష్ణ కుమార్, ఏఈఓ వినేకర్, నోడల్ ఆఫీసర్ మనోహర్ రావు, సంఘం అధ్యక్షులు తోట అశోక్, రైతు పెండం సారయ్య, పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చాటిన టిఆర్‌జెసి విద్యార్థినులు

ప్రజాపక్షం/నెక్కొండ:రాష్ట్ర వ్యాప్తంగా బుధ వారం 10వ తరగతి పరీక్షా ఫలితాలు విర మణ వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని రాష్ట్ర గురుకుల పాఠశాల లో 98.6/శాతం విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధిం చాలని ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. 600కు గాను 577 మా ర్కులతో ఎర్రోజు హాసిని ప్రథ మ స్థానం సాధి ంచారని, ఆమె అన్నారు. పాఠ శాలలో 73 మంది విద్యార్థినిలు పరీక్షలకు హా జరు కాగా ఇందులో 45మందివిద్యార్థినిలు 600కు గాను 500 పైన మార్కులు సాధిం చారని ఆమె అన్నారు. ఎర్రోజు హాసిని 577 తడక నేహా గౌడ్ 574 సప్పిడి దివ్యశ్రీ 570 రాగం హర్షిని 569 తంగళ్ళపల్లి సిరి చరణ 569 మార్కులు సాధించి పాఠశాలకు ఉపా ధ్యాయుని ఉపా ధ్యాయులకు ప్రభుత్వానికి తల్లిదండ్రులకు గౌరవం తీసుకొచ్చారని ఈ సందర్భంగా వీరిని ప్రిన్సిపాల్ శ్రీదేవితో పాటు పాఠశాల ఉపా ధ్యాయ బృందం అభినందించారు.

# భూ సమస్యలు లేని గ్రామాలుగా భూ భారతి చట్టం

భూ భారతి చట్టంలో మొత్తం 23 సెక్షన్స్

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజాపక్షం/నర్సంపేట : భూ సమస్యలు లేని గ్రామాలుగా భూ భారతి చట్టం, భూ భారతి చట్టంలో మొత్తం 23 సెక్షన్స్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నర్సంపేట పట్టణంలోని రైతు వేదిక ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. తొలుత వరంగల్ కూడలి నుండి ర్యాలీని నిర్వహించగా ఆర్యాలీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదలు రైతులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన ప్రారంభించిన కొద్ది రోజులకే పూర్తిస్థాయిలో గ్రామస్థాయి నుండి అన్ని రకాల సమస్యలు పరిష్కారం కోసం 90 రోజుల సమగ్ర సర్వే జరిపామన్నారు. ధరణి పోర్టల్ లో రైతులకు ఇబ్బందులు జరుగుతున్నాయని సర్వేలో తేలిందని పేర్కొన్నారు. అందరికీ సరైన న్యాయం జరిగేందుకు గాను నిపుణులతో తయారుచేసి భూ భారతి చట్టం రూపాంతరం చెందిందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తో భూ చట్టం 50 సంవత్సరాల వెనక్కి వెళ్ళిందని ఆరోపించారు. నర్సంపేట మండలంలో 17 వేల ఎకరాల భూమి ఉండగా ఇప్పటివరకు 14600 ఎకరాలకు భూమి పట్టాలు ఇచ్చామని, మరో మూడు వేల పట్టాలు ఇవ్వాల్సి ఉన్నదని ప్రస్తుతం 4 వేల దరఖాస్తులు వచ్చాయి.ఈ భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను అవలీలగా పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భూముల పట్ల గ్రామాల సమస్యలను గ్రామాల్లోనే సదస్సులు నిర్వహించి పరిశీలన చేసి, అక్కడే సమస్యలు పరిష్కారం చేస్తామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టంలో రైతుల సమస్యలు పరిష్కారం చేయడానికి మొత్తం 23 సెక్షన్స్ ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మొత్తం 23 సెక్షన్ల భూ భారతి నూతన చట్టంపై రైతులకు కలెక్టర్ అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, ఎమ్మార్వో రాజేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ కుమార్, ఏఈఓలు అశోక్ కుమార్, శ్యాం కుమార్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, పలువురు అధికారులుపాల్గొన్నారు.

# ఉద్యోగులకు కదిపికొండలో ఇండ్ల స్థలాలు కేటాయించాలి

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** టీఎన్‌జీఓస్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ చైర్మన్ లక్ష్మ ణరావు అధ్యక్షతన పలివెల్పులలోని టీ ఎన్ జీ ఓస్ హౌసింగ్ సొసైటీ భవనంలో నిర్వహించారు.ఈ సమావేశ ప్రారంభానికి ముందే హౌసింగ్ సొసైటీ నూతన కార్యాలయ భవనం ముఖ్య అతిథులు టీఎ న్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు,జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్, టీ ఎన్ జీ ఓస్ కేంద్ర సంఘ మాజీ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, అన్నమనేని జగన్మోహన్‌రావు చేతుల మీదుగా జరిగి నది. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై నిత్యం పోరాడుతున్నామని, ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలను పలుమార్లు తీసుకువెళ్లామని,సమస్యల పరిష్కారం కొరకు ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకు వస్తున్నామని, సమస్యల సాధన కొరకు కార్యాచరణ ఇప్పటికే ప్రకటించడం జరిగినదని పేర్కొన్నారు. కదిపికొండలో టీ ఎన్ జీ ఓస్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన స్థలంలో సభ్యులకు ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి ముజీబ్, ఆకుల రాజేందర్ మాట్లాడారు. కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నూ తన కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా హౌసి ంగ్ సొసైటీ కార్యవర్గానికి అభినందనలు తెలియజే శారు. అన్నమనేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ హౌసింగ్ సొసైటీకి పూర్తిస్థాయిలో అండదండలు అంది స్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్లు అశోక్, అంజాద్ అలీ, రత్న వీరాచారి,సదానంద రావు, శ్యాంసుందర్, కత్తి రమేష్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్,బూరుగు రవి,పోలు రాజేశ్వర్ రెడ్డి,భగవాన్ రెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

**ప్రజాపక్షం/కాజీపేట :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట డివిజన్ పరిధిలోని కాజీపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిస రాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డిను అడి గి తెలుసు కున్నారు.పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవస రమని, ఇందుకొసం నగరంలో నిరంతరం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్‌కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచిం చారు.పోలీస్ కమిషనర్ వెంటకాజీపేట్ ఏసీపీ తిరుమల్, ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి,ఎస్.ఐ.లునవీన్,లవణ్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు అరసం..మేడే సదస్సు, కవి సమ్మేళనం

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో మేడే సదస్సు, కవి సమ్మేళనం మే 1 న బాల సముద్రంలోని సిపిఐ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహి స్తున్నట్లు అధ్యక్షులు బూర భిక్షపతి, ప్రధాన కార్యదర్శి డా. మార్క శంకర్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వెలుపదాసు రమ ఎన్.ఐ.టి వరంగల్, విశిష్ట అతిథులుగా కాజీపేట పురుషోత్తం, విశ్రాంత జిల్లా అటవీశాఖ అధికారి, వరంగల్ భారత్ బచావో చైర్మన్ , ప్రధాన కార్యదర్శి రామబ్రహ్మం, వెంగల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మచారి నిధి గౌరవ అతిథులుగా సిపిఐ కార్యదర్శి కర్రె భిక్షపతి, ఎన్. రవీందర్, అడ్వకేట్ మరియు ప్రముఖ కవులు పాల్గొంటారు. మేడే కవి సమ్మేళన నిర్వాహకులుగా క్రాంతి కుమార్, గజ్జల స్వరూప, ఇల్లందుల లెనిన్ వ్యవహరిస్తారని వారు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా సుమ



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని రా మరా జుపల్లి గ్రామానికి చెందిన దాసగాని సుమ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. 25 నుండి 27వరకు ఖమ్మం జిల్లాలో జరిగిన మహాసభలో 61మందితో కొ త్త రాష్ట్ర కమిటీ ఆమెకు చోటు దక్కింది.

## ఐక్యంగా ఉద్యమిద్దాం: సిఐటియు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:**అంగన్వాడి హక్కుల సాధనకోసం అందరు కలిసికట్టుగా ఉద్యమి ద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, కొడకండ్ల ప్రాజెక్టు నాయ కురాలు ఎండీ మహమూద అన్నారు. బుధ వారం మండల కేంద్రంలో అంగన్వాడీల సమావేశం ఏర్పాటుచేయగా వారు హాజరై మా ట్లాడారు. అనంతరం మండలంలోని అంగ న్వాడిటీచర్లు వెల్పేర్లు సీఐటీయూలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసగాని సుమ, పీఎన్ఎం జిల్లా నాయకులు ఇంటి వెంకటరెడ్డి, రామతార, రజిత, విజయ కుమారి,యాదమ్మ, భాగ్య, సులోచన, రాణి, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండే ఎండలను దృష్టిలో ఉంచుకుని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ చేయడం జరిగింది. మండల కేంద్రమైన జఫర్‌గడ్‌లో బుధవారం ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు అంచూరి యుగంధర్ ఆధ్వర్యంలో బాటసారుల దాహా ర్తిని తీర్చేందుకుగాను మజ్జిగ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాంశెట్టి సోమన్న, దొడ్డ రమేష్, ఇమ్మడి అశోక్, గండె మురళి, అంచూరి కమల, అంచూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** అక్షయ తృతీయ సందర్భంగా పంకజ్ బజాజ్, కవిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మెన్స్‌క్లబ్ ఫ్యాషన్స్, సాలిగ్రామ్ చిట్ ఫండ్స్, జనగామ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ చైర్మన్ విజయ్‌కుమార్ బజాజ్, పూర్వ జిల్లా గవ ర్నర్లు పరుశరాములు, కృష్ణజీవన్ బజాజ్, జోన్ చైర్మన్ జయహరి, చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, సంజీవరెడ్డి, అశోక్, సుకుమార్, శివరామ కృష్ణ, గీతేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:**పహల్గాంలో పర్యాటకుల పై ముష్కరులు జరిపిన ఘటన దుర్మార్గమైన చర్య అని తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. పహల్గాం మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హనుమకొండ, వరంగల్‌జిల్లా శాఖల ఆధ్వర్యంలో అసో సియేషన్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో చేపట్టిన ర్యాలీ 200 మంది పెన్షనర్ల తో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెన్షనర్ల సం ఘం జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇ నరసిం హారెడ్డి అమానుషమైన ఈ చర్యను ప్రతి ఒక్కరూ ఖండిం చాలని పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య,ప్రధానకార్యదర్శి యన్ సదానందం మాట్లాడుతూ పహల్గాం నరమేధం అత్యంత దారుణమని అన్నారు. రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు జి వీరాస్వామి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ లు దోషులను కఠినంగా శిక్షించాలని, మృతుల కుటుంబాలకు న్యాయం జరగాలని కోరారు. పాకిస్తాన్ ఉగ్రవాదం నశిం చాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలనీ, బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని నినదిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీ కి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తరపున కుందూరు గోపాల్ రెడ్డి సంఘీభావం తెలుపుతూ పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

స్థానిక ఎస్సై గన్నమనేని శ్రావణ్ కుమార్



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని రామచంద్రపురం గ్రామ శివారులో బుధవారం టాటా ఎస్ వాహనానికి ఒక టిప్పర్ ఢీకొనగా పలువురికి గాయాలైన సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ గన్నమనేని శ్రావణ్ కుమార్ ఘటన స్థలానికి తమ సిబ్బందితో చేరుకొని వివరాలు అడిగి తెలుసుకోగా ఓదెల మండలం చిన్న కొమిరే గ్రామానికి చెందిన పదిమంది టాటా ఏస్ వాహనంలో గ్రామం నుండి భూపాలపల్లికి బయలుదేరి వివాహ నిమిత్తం వాహనములో వెళ్తున్న క్రమంలో రామచంద్రపురం దాటగా భూపాల్ పల్లి నుండి వస్తున్న ఒక టిప్పర్ అతివేగంగా, అజాగ్రత్తగా వస్తూ టాటా ఏస్ వాహనాన్ని ఢీకొట్టగా అందులో ఉన్న వారు కిందపడగా జంగా మధు, పిల్లి శ్రీనివాస్, తొట్ల కొమురమ్మ, సామిని రజితకు, మామూలు గాయా లు కాగా తొట్ల సునీత, ముత్యాల రాజమ్మకు రక్త గాయాలవడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ, అతి వేగంగా అజాగ్రత్తగా వాహనం నడిపి యాక్సిడెంట్ కి కారణమైన సదరు టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# బసవేశ్వరుడి ఆశయాలు నేటి తరానికి తెలియాలి

ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

బీసీ సంక్షేమ అధికారి శైలజ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** బసవేశ్వరుని ఆశయాలు నేటి తరానికి తెలియవలసి ఉ ందని బీసీ సంక్షేమ శాఖ అధికారి శైలజ అన్నారు. బుధ వారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బసవేశ్వర జ య ంతిని ఘనంగా నిర్వహించినట్లు బీసీ సంక్షేమ శాఖ అధి కారి శైలజ తెలిపారు. బిసి సంక్షేమ అధికారి శైలజ బస వేశ్వరునికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రీ బసవేశ్వ రు డు భారతదేశంలో సమానత్వానికి, మానవతా విలువలకు ప్రాతినిధ్యం వహించిన మహానుభావుడని కొనియాడారు. బసవేశ్వరునికి సేవలు నేటి తరాలకు తెలియాలనే లక్ష్యం తో ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగ యత్, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ కార్యా లయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి శర్మ పదవీ విరమణ

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానంలో ఆలయ ప్ర ధాన అర్చకుడిగా విధులు నిర్వహించిన త్రిపురారి కృష్ణమూర్తి శర్మ బుధవారం పదవీ విరమణ చేశారు. ఆయన గతంలో ఆలయ అర్చక విధుల్లో వివిధ హోదాలలో కొనసాగారు. ప్రధాన అర్చక హోదాలో పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనకు నేటి ఉదయం 11:30 గంటలకు దేవస్థానం కళ్యాణ మంటపం వద్ద ఆలయ వర్గాల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు ఆలయ ఈఓ మహేష్ తెలిపారు.

## టెన్త్ మండల టాపర్‌గా కె.సాత్విక్

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి కె. సాత్విక్ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల టాపర్‌గా నిలిచాడు. కమలాపూర్ మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు (13), ప్రైవేట్ పాఠశాలలు (05), రెసిడెన్షియల్ (04) పాఠశాలలు నుండి 620 మం ది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 572 మంది విద్యార్థులతు ఉత్తీర్ణులయ్యారు. 13 ప్రభుత్వ పాఠ శాలల్లో 221 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 191 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠ శాలల ఉత్తీర్ణత శాతం 86.43 శాతం. కాగా ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు నుండి టి. సాయి సిద్దార్థ 558 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు.విద్యార్థి సాయి సిద్దార్థ ని ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎంజెపి గర్ల్స్ ప్రిన్సిపాల్ సౌజన్య విద్యార్థిని అభినందించారు.

## పదిలో ప్రభుత్వ విద్యార్థుల సత్తా

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచారు. వంగర పివి రంగారావు బాలికల గురుకులం విద్యార్థిని కన్నెవేని సింధు 566 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. ముల్కనూర్ మాడల్ స్కూల్ విద్యార్థిని దొండ అక్షయ 556తో రెండవ స్థానం సాధించింది. గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎస్ అశ్రిత సాయి 547, కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థిని ఎం.హారిక 518తో మూడు నాలుగు స్థానాలు దక్కించుకున్నారు. మండలంలో మొత్తం 352 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరై 343మంది ఉత్తీర్ణత సాధించారు.

## బాధితులకు ఆసరాగా సిఎం రిలీఫ్ ఫండ్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** బాధితులకు ఆసరాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టంపల్లి అయిలయ్య అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీచేసారు. అ యిలయ్య మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇసంపెల్లి వినయ్ రూ.60 వేలు, పోలు రజిత రూ.28వేలు, చాగంటి యశ్వంత్ రాజ్ రూ.22 వేల విలువైన చెక్కులు అందజేసారు. కాంగ్రెస్ నాయకులు తాళ్ల పెల్లి సదానందం, దబ్బా శంకర్, చాగంటి వెంకటేశ్వర్లు, ఎల్కపెల్లి ప్రేమలత, మారుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మాచర్ల కుమారస్వామి, సదానందం, పచ్చునూరి కరుణాకర్, సాతూరి కొంరయ్య, ఎల్కపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ఏటూరు నాగారం మండల పరిధిలోని రొయ్యూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో 0 నుండి6 సంవత్సరాలలోపు పిల్లలకు ఆర్‌బిఎస్కే ఏటూరు నాగారం బృందం ఆధ్వర్యంలో శారీరక మానసిక ఆరోగ్య పరిస్థితి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహార లోపం లేకుండా ఉండాలంటే పౌష్టికాహారం ఇవ్వడం బయట అమ్మే తిను బండారాలు తినిపించవద్దని చెప్పారు. అలాగే అప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ నరహరి, ఫార్మాసిస్ట్ సిహెచ్ భాస్కర్, ఏఎన్‌ఎం రజిని, రొయ్యూరు అంగన్‌వాడీ టీచర్లు రత్నమాల, జ్యోతి, కుసుమ జగదాంబ, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 14 సంవత్సరాలలోపు పిల్లలకు క్రీడా సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడల అధికారి తుల రవి ఆదేశంతో ఏటూరునాగారం క్రీడాప్రాంగణంలో హ్యాండ్ బాల్, ఫిట్‌నెస్‌పై 14 సంవత్స రాలలోపు ఉన్న బాల బాలికలకు సమ్మర్ క్యా ంప్ నిర్వహించారు. ఈ క్రీడా సమ్మర్ క్యాంప్ 2025 మే01 నుండి జూన్ 06 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపులో పాల్గొన్న చిన్నారులకు జిల్లా కలెక్టర్ క్రీడల అధికారి చేతుల మీదుగా సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు మీ చిన్నారులను సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనాలకున్న వారు పర్వతాల కుమారస్వామిని 96664 85815 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# కోతలు లేకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### జినుకల కృష్ణాకర్‌రావు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని కోతలు లేకుండా కొనుగోలు చేయాలని బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు, రైతు నాయకులు జినుకల కృష్ణాకర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి మండలాధ్యక్షుడు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, రైతు నాయకులు జినుకల కృష్ణాకర్ రావు, బిజెపి నాయకులు ఇంచర్ల సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు, రైతు నాయకులు జినుకల కృష్ణాకర్‌రావు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో రైతులను మోసం చేసి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ గద్దెనెక్కిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ అని అర కొర అంటే 40 శాతం రైతులకు రుణమాఫీ చేసి పూర్తి రైతులకు రుణమాఫీ చేసినట్లు అబద్దాలు చెబుతూ అలీబాబా అరడజన్ దొంగల మాదిరిగా మంత్రులందరూ బుకాయించడం సరైందని కాదని అరంభ సూరత్వం లాగా రైతు భరోసాను మూడు ఎకరాల వరకే వేయడం రైతులకు ఇ న్సూరెన్స్ ఇవ్వక పోవడం, పూర్తిగా బోనస్ ఇవ్వకపో వడం, అతివృష్టి అనావృష్టిలో ఉపయోగపడే ఫసల్ బీమా యోజన చేయకుండా రెండు సంవత్సరాలుగా రైతులను ఇబ్బంది పాలు చేయడం మంచిది కాదన్నారు. రైతులకు, కొనుగోలు సెంటర్లలో అందుబాటులో ఉంచా లని డిమాండ్ చేశారు. రైతులు కంటతడి పెడితే మిల్లర్లకు, ప్రభుత్వానికి మంచిది కాదని గమనించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతులకు న్యాయం జరిగేలా చేయాలని లేనిచో బిజెపి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని లేకుంటే పెద్దయెత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గాదం కుమార్, మండల నాయకులు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, వేల్పుకొండ రఘువీర్, ఆకుల రాజేందర్, అప్పాని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పిల్లలకు క్రమం తప్పకుండా వేయించాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్రమం తప్పకుండా పిల్లలకు టీకాలు వేయించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల రావు అన్నారు. బుధ వారం గోపాలరావు రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జాకారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలను, వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్ ప్రకారం సకాలంలో పిల్లలకు టీకాలు వేయించాలని, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు, తల్లులకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునే పిల్లల జాబితాను ముందస్తుగానే తయారు చేసుకొని టీకాలు ఇచ్చే తేదీని, సమయాన్ని, కేంద్రాన్ని మొదలగు సమాచారాన్ని తల్లులకు తెలిపి, పిల్లలను టీకాలు ఇచ్చే కేంద్రాలకు ఆశా కార్యకర్తలు తీసుకురావాలని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందితో డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అంగన్‌వాడీ సెంటర్లలో ఉప కేం ద్రాలలో నిలువ ఉంచుకోవాలని, ఉపాధిహామీ పథకాల ప్రాంతాలను గుర్తించి అక్కడ పనిచేసే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుజాత, ఆశా కార్యకర్తలు ఎస్కే నసీమా, రజితలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా భేరీ తాడనం దేవతాహ్వానం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**బ్రహ్మోత్సవాలలో భాగంగా భద్రకాళి దేవాలయంలో బుధవారం భేరి తాడనం దేవతాహ్వానంను వైభవోపేతంగా నిర్వహించారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ధ్వజారోహణం, చతుస్థానార్చన నిర్వహించి అనంతరం భేరీ తాడనం దేవతాహ్వానం ఆలయ అర్చకుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారిని పర్వతరాజకుమారిగా అలంకరించి వృషభ వాహనం మీద సాయంకాలం అమ్మవారిని మృగవాహినిగా అలంకరించి ఊరేగింపు చేశారు. నాలుగు పాదాలు కలిగిన వృషభాన్ని ధర్మస్వరూపంగా శాస్త్రాలు అభివర్ణించాయి. అట్టి వృషభ వాహనంపై పర్వతరాజకుమారిగా సేవించబడుతున్న అమ్మవారిని దర్శించడం పట్ల ధర్మశ్రద్ధ కలుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె అశోక్, కృష్ణ, పర్ణిక, వరంగల్ మహానగర్ అధ్యక్షులు బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండి సారంగపాణి, వరంగల్ అధ్యక్షులు పొన్నం మొగిలి, ముదిరాజ్ నాయకులు పిట్టల సత్యనారాయణ, చొప్పరి సోమయ్య, కార్పొరేటర్ చింతాకుల అనిల్, చింతాకుల సునీల్, రాజమొగిలి, సంపత్, ఉమేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు పరిశీలన

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని ఆలీంపూర్, లక్ష్మాపూర్ గ్రామాలలో బుధవారం ఎంపీడీవో మల్లి ఖార్జున్ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు కట్టుకుంటేనే బిల్లు మంజూరవుతుందని, 60 గజాల్లోనే నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రేవతిగౌడ్, కారోబార్ మురళి, మాజీ ఎంపిటీసీ సభ్యులు ఎండీ మసూద్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కర్ణాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్, పరమేష్, నాయకులు నజీర్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ఈనెల 3లోపు అందజేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని అన్ని గ్రామాలలో నుంచి రాజీవ్‌యువ వికాసం పథకానికి గాను దరఖాస్తులు చేసుకున్న వారంతా ఫారాలను ఈనెల 3వ తేదీలోగా ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో మల్లిఖార్జున్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 1999 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 1500ల మంది ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారని మిగిలిన వారు 3వ తేదీ సాయంత్రం 5లోగా కార్యాలయంలో అందజేయాలన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల జెండా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట సెక్షన్ సబ్‌స్టేషన్ వరణలో 327 యూనియన్ జెండాను రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి నరేందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కంపెనీ జాయింట్ సెక్రటరీ వీరాంజనేయులు, మహేందర్, బాలరాజు, రవీందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## విజయదుందుభి మోగించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విజయదుందుభి మోగించారు. విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలను సాధించడం జరిగింది. దీంతో గ్రామ గ్రామాన ఉపాధ్యాయులతో సహా గ్రామ పెద్దలు వారిని అభినందించారు. మండలంలోని చిన్నమడూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు గడ్డం కేజియా 546 మార్కులు, కామారెడ్డిగూడెంకు చెందిన మూడ ఐశ్వర్య 543 మార్కులు, ధర్మాపురం గ్రామానికి చెందిన వాంటోతు దినేష్ 543 మార్కులను సాధించి జయకేతనం ఎగరవేశారు.

## చిట్యాల నూతన తహసీల్దారుగా ఇమమ్ బాబా షేక్

**ప్రజాపక్షం/చిట్యాల:**నూతన ఇంచార్జి తహశీల్దార్‌గా ఎండి ఇమామ్‌బాబా షేక్ బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో విధుల పట్ల బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ తాహశీ ల్దారు గా విధులు నిర్వహించిన నల్లబెల్లి హేమ లాంగ్ లీవ్ లో వెళ్లి పోగా, భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహించిన ఇమమ్ బాబా షేక్ చిట్యాల ఇంచార్జి తాహశీల్దారుగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పర్యటనలో భాగంగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం సిరొంచా సమీపంలో గల ఫంక్షన్ హాలులో జరిగిన మద్దులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాల్నె బాపురెడ్డి కూతురు వివాహా మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# పదవీ విరమణ చేసిన పోలీసులకు సన్మానం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో తమ సర్వీసు పూర్తి చేసుకొని బుధవారం పదవీ విరమణ చేసిన ములుగు పిఎస్ నందు విధులు నిర్వహిస్తున్న పి లక్ష్మారెడ్డి ఎస్ఐ, పిసిఆర్ నందు విధులు నిర్వహిస్తున్న బి రవీందర్ ఏఎస్ఐ, ఏఆర్ కానిస్టేబుల్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెచ్‌సి ఎస్‌డి కాజా మొయినుద్దీన్, ఏటూరునాగారం పిఎస్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వి రామారావులకు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ములుగు జిల్లా ఎస్‌పి శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సుదీర్ఘంగా సేవలందించి తమ సర్వీసు పూర్తి చేసుకొని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్నలను పొందారని, వారి సేవలను మరువలేమని, పదవీ విరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చునని అన్నారు. పోలీస్ రిటైర్‌మెంట్ కేవలం వారి వృత్తికే కాని వారి వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించారని, పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్‌పి రవీందర్, ఎస్‌బి ఇన్స్‌స్పెక్టర్ శంకర్, ఆర్ఐ వెంకటనారాయణ, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## కుకునూరుపల్లిలో పది ఫలితాల్లో 75 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/కొండపాక:** కుకునూరుపల్లి మండలంలో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థులు 158 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 119 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ బచ్చలి సత్తయ్య తెలిపారు.

## కోహెడ మండలంలో 89.4 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/కోహెడ:** కోహెడ మండలంలో 447 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాయగా 400 మంది విద్యార్థులు 89.4 ఉత్తీర్ణత సాధించారు.జడ్పీహెచ్ఎస్ కోహెడ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇ.ప్రదీప్ కుమార్ 553 మార్కులతో మొదటి స్థానంలో, జడ్పీహెచ్ఎస్ శనిగరం ఉన్నత పాఠశాల విద్యార్థి మని సృజన్‌రెడ్డి 552 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.మండలంలో శనిగరం, తంగళ్ళపల్లి, వరికోలు, చంచల్‌చెరువుపల్లి, పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆర్ పద్మయ్య మాట్లాడుతూ ఎస్ఎస్సిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది.

## ధూళిమిట్టలో పదిలో వందశాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ఒక్కప్పుడు కార్పొరేట్ విద్యారంగానికే పరిమితమైన ర్యాంకులు నేడు ప్రభుత్వ బడుల విద్యార్థులు కైవసం చేసుకుంటున్నారు.2025 విద్యా సంవత్సరంలో బుధవారం విడుదలైన పదవతరగతి ఫలితాల్లో ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాల విధ్యార్థిని విద్యార్థులు వందశాతం ఉతీర్ణత సాధించారని, పాఠశాలలో 31మంది పరీక్ష రాయగా 31 మంది ఉత్తీర్నతతో100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల ఫలితాల్లో మండలంలో మెదటి జిల్లాలోనే 2వ స్థానంలో ప్రైవేట్, కార్పోరేట్ విధ్యాస్థలను మించిన నాన్యమైన ఫలితాలు ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి మద్దూరు ధూల్మిట్ట మండలాల్లో మండల టాపర్‌గా ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గొనపల్లి వైష్ణవి (566) నిలవగా ధూల్మిట్ట పాఠశాలలో రెండవ స్థానంలో కాటం నిహారిక (550), మూడవ స్థానంలో బత్తిని రిషివర్ధన్ (544) నిలిచారు. ఉమ్మడి మద్దూరు ధూల్మిట్ట మండలాల్లో మండల టాపర్‌గా ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గొనపల్లి వైష్ణవి (566) తో పాటుగా కాటం నిహారి, బత్తిని రిషివర్ధన్ కు పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సిఎచ్. వెంకటయ్య, కె.నాగరాజు, రాములు, నరేష్, రంజిత్ కుమార్‌లు అభినందించారు. రాబోవు 2025 నుండి 2026వ విద్యా సంవత్సరంలో మరింత విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా తల్లిదండ్రుల సహకారం అందిచాలని కోరారు.

## పేటలో బసవ సేవాసదనలో బసవేశ్వర జయంతి ఉత్సవాలు




**ప్రజాపక్షం/ సదాశివపేట :** సదాశివపేట పట్టణంలో మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ని పురస్కరించుకొని వీరశైవ సమాజం చౌకి మఠం శ్రీజగద్గురు పందచార్య బసవ సేవా సదన్ నందు ఉదయం 7.30 ఫట్స్థల ధ్వజరోహణము తదుపరి మహాత బసవేశ్వర చిత్రపటానికి పూజా కార్యక్రమం ,సామూహిక ప్రార్థన తదుపరి బసవ చౌక్ చేరుకొని ఆశ్వార్డు బసవేశ్వరుడకి పూల మాల సమర్పించి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు అద్యక్షులు చీల మల్లన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంగారెడ్డి శాసన సభ్యులు చింత ప్రబాకర్ బసవేశ్వరుని చిత్రపటానికి పూజ కార్యక్రమం,సామూహిక ప్రార్థన అశ్వరుడా బసవేశ్వర్ చౌక్ వద్ద ద్వజరోహణం లోపాల్గొని సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు కంకణ బద్ధుడైన మహాత్ముడు మహాత్మా బసవేశ్వరుడని కొని ఆడారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ 12 వ శతాబ్దంలో కులమత జాతి వర్గ బేదాలను రూపుమాపేందుకు విశేషమైనటు వంటి కృషి చేసిన గొప్ప మహోన్నతుడు మహాత్మా బసవేశ్వరుడు ఆనాడు బసవేశ్వరుడు పరిపాలన యాంత్రాంగాన్ని ఏ విధంగా అయితే కొనసాగిచాడో అదే స్పూర్తితో ఈ నాడు మన పార్లమెంటు నిర్మాణాన్ని చూస్తే తెలిసిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు, బోవడగామ శ్రీశైలం, ఉపాద్యక్షులు, గంతల బస్వరాజ్, కోవూరి విజయ్ కుమార్, కోశాధికారి పులిమామిడి వీరేశం, గౌరవ కార్య వర్గ సభ్యులు ,మహిళామూర్తులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలకు సత్వర పరిష్కారం

- జిల్లా కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** భూ భారతి నూతన చట్టంతో రైతుల భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. బుధవారం జగదేవ్‌పూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. గత పది సంవత్సరాల కాలంలో ధరణి ఫోర్టర్‌తో ఇబ్బందులకు గురైన రైతులకు భూ భారతి నూతన చట్టంతో సమస్యలు అప్పటికప్పుడు పరిష్కారమవుతాయని తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టం ముసాయిదకు 2024లో రూపకల్పన చేసి 2025 ఎఫ్రిల్ 14న ఈ చట్టానికి చట్టబద్రత కల్పించినట్లు వివరించారు. ఈ చట్టం ద్వారా 2014 వరకు సాదాబైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులకు హక్కు పత్రాలను అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే పట్టా భూములు ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో తప్పుగా నమోదైన భూములపై సమగ్ర విచారణ నిర్వహించి పట్టా భూములుగా క్రమబద్ధికరించనున్నట్లు తెలిపారు. కాగా వివిధ భూ సమస్యలపై సిపిఐ నాయకులు దయానంద్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు సమస్యలపై సూచనలు, సలహాలు చేయగా జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ) అబ్దుల్ హమీద్ సమస్యలపై నివృత్తి కల్పించారు. ఈ గజ్వేల్ ఆర్డీఒ చంద్రకళ,ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి,జగదేవ్‌పూర్ ఎమ్మార్వో నిర్మల,ఎంపిడిఒ రాంరెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో రఘువీర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎఒ వసంతరావు,అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా భవవాన్ బసవేశ్వర జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ బసవేశ్వరుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సమాజంలో ఏర్పడిన వర్గా వర్ణ జాతి కుల మత అంటరానితనం నరబలులు సతి సహగమనం, లాంటి ఆచారాలతో బ్రష్టు పడుతున్న సమయంలో కర్ణాటక రాష్ట్రంలోని భాగేవాడి గ్రామంలో మాదాంబ మాది రాజుల సంతానంగా నందీశ్వర అంశంతో జన్మించిన భగవాన్ శ్రీ బసవేశ్వర, సమాజంలో జరుగుతున్న పరిణామాలను అరికట్టాలని పోరాటం చేశారు.జాత వేద మునీశ్వరుల దగ్గర లింగ దీక్షను పొంది మానవులంతా సమానమని స్త్రీ పురుష భేదాలు తగవని అందరికి లింగ దార చేశారు.విజ్జల రాజు ఆస్థానంలో ప్రధానమంత్రిగా ఉండి అందరికి సమన్యాయం చేకూర్చే అనుభవ మండపాన్ని నిర్మించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ అన్నపూర్ణ, సిఐ ఎల్ శ్రీను, ఎల్ రాజు, ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు, అర్చకులు సిబ్బంది, ఒగ్గు పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్ఓఆర్ 2025 చట్టం వెసులు బాటు కల్పిస్తుదన్నారు. గుమ్మడి దల జిన్నారం మండల కేంద్రాలలో భూ భారతి చట్టంపై బుదవారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలక్టర్ ఈ కొత్తచట్టం వల్ల రైతులకు చేకూరే ప్రయోజనాలు చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంజేటేషణ్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి రికార్డులను భూ భారతి లోనమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే ఈ చట్టం అమలులోకి వచ్చిన అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి ఆర్జీలు స్వీకరిస్తారన్నారు. ఈ ఆర్జీలను పరిశీలించి నిబందనలకు అనుగుణంగా తప్పులు సవరిస్తారని ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అప్పీలు చేసుకున్న సన్న ,చిన్న కారు పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. ఆదార్ తరహాలో నే భూముల వివరాలను కూడిన భూదార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలక్టర్ మాధురి జిల్లా వ్యవసాయ అదికారి శివప్రసాద్ పటాన్‌చెరు నియోజకవర్గ ం ప్రత్యేకాధికారి దేవుజా, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్లు పరమేష్, బిక్షపతి రెవెన్యూ అధికారులు రైతులు ,రైతు సంఘాలు మహిళలు ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## ధూళిమిట్టలో సాఫ్ట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరం''



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా సంస్థ మరియు యువజన క్రీడల ఆధ్వర్యంలో ధూల్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల క్రీడా మైదానంలో సాఫ్ట్‌బాల్ క్రీడపై వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. మే 1నుండి 31 వరకు పాఠశాలలో ఉదయం, సాయంత్రం 14 సంవత్సరాలలోపు బాలబాలికలకు శిక్షణ శిభిరాన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఒంటిపై పెట్రోల్ పోసుకుని ''యువకుడి ఆత్మహత్యాయత్నం''

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ప్రేమ ఓ యువకుని ప్రాణం మీదుకు తీసుక వచ్చిందా..!? యువతకు సరైన అవగాహన కల్పించడంలో కుటుంబం సభ్యులతో పాటుగా బడి, కళాశాలల ఉపాధ్యాయులు, పోలీసులు ఇలా తప్పు ఎవరిది..? అయినా బలైపోతుంది మాత్రం యువతనే. కారణం లేకుండా ఎవరు ఎలాంటి అగాయిత్యాలు చేసుకోరు. కాని చిన్నచిన్న కారణాలతో ప్రాణాల తీసుకోవడం సరైనది కాదు. ఇందుకు విధ్యా, పోలీస్ శాఖలు సమాజంలో, ముఖ్యంగా మైనర్‌లకు జీవితంపై అవగాహన కల్పించడం అవసరం. వివరాల్లోకి వెళితే ధూల్మిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (19) ఇంటో ఎవరు లేని సమయంలో ఒంటిపై పెట్రొల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. దీంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వెంటనే చికిత్స కోసం చేర్యాల, అక్కడి నుండి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇర్ఫాన్ 70 శాతం కాలడంతో మెరుగైన వైద్యం కోసం హైద్రబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తుండగా, ప్రథమికంగా బాదితుడు ప్రేమ వ్యవహరమే ఇందుకు కారణంగా స్థానికులు చెబుతున్నారు.

## సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు బసవేశ్వరుడు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కుల,మత వర్గ,వర్ణ వివక్షత లేకుండ సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు విశ్వగురువు. మహాత్మ బసవేశ్వరుడని మాజీ మంత్రి, సిద్దిపట ఎంఎల్ఏ హరీష్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పొన్నాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వగురువు బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో డిఆర్ఓ, వీరశైవ లింగాయత్ సంఘాలతో కలసి ఎమ్మెల్యే హరీష్‌రావు పాల్గొని బసవేశ్వరుని విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఏ హరీష్ రావు మాట్లాడుతూ సమసమాజం, సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు బసవేశ్వరుడు అని కొనియాడారు. కోకపేటలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో బసవ భవన్‌లో నిర్మాణానికి 10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సమసమాజ స్థాపనకు బాటలు వేసిన బసవేశ్వరుడు చూపినమార్గంలో నడవటమే మనం ఆయనకు కిచ్చే నిజమైన నివాళి అన్నారు. వీరశైవ లింగాయత్ సమాజాన్ని స్థాపించినమహాత్మబసవేశ్వరున్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిబిసిడిఓ నాగరాజమ్మ. లింగాయత్ సంఘాల ప్రతినిధులు శివప్ప, శివకుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించాలి

జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించాలని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసులకు సహకరించాలని, ప్రజా శాంతికి భంగం కలిగే ఏలాంటి సంఘటన లెదురైన నేరుగా మా దృష్టికి తీసుకురావాలని, ఇరు మతాల మద్య శాంతి ని నెలకొల్పేందుకే జిల్లా పోలీసు శాఖ పీస్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. జిన్నారం గ్రామం శివారులో నిర్మాణంలో ఉన్న శివాలయం గుట్టపైకి వెళ్లే దారి ప్రక్కన గల పెద్ద బండరాయి పై ఉంచిన శివుని విగ్రహాన్ని కోతులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఇట్టి విషయమై జిన్నారం మండలంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల వలన ఇరు మతాల మద్య శాంతిని నెలకొల్పేందుకే 2904.2025 జిన్నారం మండలం ఉట్ల గ్రామంలో గల ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీసు శాఖ ఆద్వర్యంలో పటాన్ చెరు సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ కుల మతాలకు చెందిన పెద్దలు ,కుల సంఘాల పెద్దలు సుమారు 500 మందిచే పీస్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు శాఖ ఆహర్నిశలు కృషి చేస్తుందని ప్రజా శాంతికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏలాంటి సంఘటనలు ఎదురైన మీ సమీప పోలీసు స్టేషన్‌లో ,డయిల్ 100 కు సమాచారం అందించాలే కాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలను చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేసి వారి పై ప్రత్యేక నిఘా ఉంటుందని పార్వర్డ్ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వివిధ కుల ,మతాలకు చెందిన పెద్దలకు వివిధ కుల మతాలకు చెందిన పవిత్ర స్థలాల వద్ద ఆధునిక సదుపాయాల ఆధునిక కలిగిన సీసీ కెమెరాలను వాటి నిడివి నెల రోజులు ఉండే హార్ట్ డిస్క్‌లను ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. సిసి కెమెరాల ఆదారంగా నేరాలను నియంత్రించడంతో పాటు జరిగిన నేరాలను నివృత్తి చేయవచ్చునన్నారు. ఈ పీస్ మీటింగ్ నందు ఆదనపు ఎస్పీ ఏ సంజీవరావు, పటాన్‌చెరు డిఎస్పీ రవీంధర్‌రెడ్డి, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ నయిాముద్దీన్ వినాయక్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేష్, జన్నారం ,ఎస్‌ఐ నాగలక్ష్మి , హత్నూరా ఎస్‌ఐ సుభాష్ ,పటాన్‌చెరు సబ్ డివిజన్ కు చెందిన వివిధ కుల మతాలకు చెందిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రేగోడు మండల టాపర్‌గా నందిని

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండల కేంద్రం లోని పదవ తరగతి ఫలితాల్లో రేగోడు కస్తూర్బా బాలికల విద్యాలయం లో 100% ఉత్తీర్ణత సాధించింది 35 మంది విద్యార్థులకు గాను 100%ఉత్తీర్ణత సాధించారని ప్రత్యేక అధికారి స్వయంప్రభ తెలిపారు మోడల్ పాఠశాలలో చదువుతున్న జి నందిని 562 మార్కులతో మండల టాపర్గా నిలిచింది అత్యధిక మార్కులు సాధించిన సిబ్బందితో పాటు తల్లి దండ్రులు అభినందించారు రేగోడు లో 27 మంది గజవాడ పాఠశాలలో 13 మంది జగిర్యలలో పాఠశాలలో నలుగురు టి.లింగంపల్లిలో 11మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ గురునాథ్ తెలిపారు.

## పిల్లుట్లలో సివిల్‌రైట్స్ డే

**ప్రజాపక్షం/శివ్వంపేట :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం ప్రతీ ఒక్కరికి సమాన హక్కులు ఉంటాయని, ప్రతీ ఒక్కరు ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఎస్సై మధుకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు తెలిపారు. బుధవారం మండలంలోని పిల్లుట్ల గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరు కూడా కులం పేరుతో గానీ, మతపరమైన ఘర్షణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కులాల వారిగా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎవరిని కూడా అంటరానివారిగా చూడకూడదని, ప్రతీ ఒక్కరు కలసిమెలసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్‌ఐ కిషన్, మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, పంచాయతీ కార్యదర్శి నగేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతిలో 95శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో శివ్వంపేట మండలంలో 95శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ బుచ్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పాంబండ, రత్నాపూర్, పెద్దగొట్టిముక్ల గ్రామాల పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని పేర్కొన్నారు. గోమారంకు చెందిన కె.రక్షిత 550తో మండల టాపర్‌గా నిలువగా పెద్దగొట్టిముక్ల పాఠశాలకు చెందిన కె.శ్రీవల్లి 545 మార్కులతో ద్వితియస్థానంలో నిలిచారు.

## బసవ జయంతి వేడుకలో ఎమ్మెల్యే చింతాప్రబాకర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** బహుజన వర్గాలను రాజ్యాదికారానికి చేరువ చేసిన దార్శనికుడు బసవేశ్వరుడని స్థానిక ఎమ్మెల్యే చింతాప్రబాకర్ అన్నారు. బసవ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ బసవేశ్వరుడి విగ్రహానికి అలాగే సదాశివ పేట లో బసవేశ్వరుడి విగ్రహానికి పూల మాల వేసి పూజ ఎమ్మెల్యే పూజ చేశారు. ఈసందర్బంగా చింతాప్రభాకర్ మాట్లాడుతూ సమాజాన్ని స్థాపించిన మహనీయుడు అన్ని కులాలు ,మతాలు, మహిళలకు సమానత్వం కావాలని ఆ నాడు కోరుకున్న మహనీయుడు బసవేశ్వరుడు అన్నారు. కాయకవే కైలాసం అని చెప్పిన గొప్ప వ్యక్తి ,కష్టంలోనే సుఖం ,స్వర్గం ఉందని బసవేశ్వరుడు చెప్పాడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ రాబోయే తరాలకు వారు ఆచరించే విదానాలను చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నాయకులు శివరాజ్ పాటిల్ జిల్లా అధి కారి జగదీశ్వర్, రామప్ప ,చీల మల్లన్న సిద్దేశ్వర్ ,మల్లిఖార్జున్, ముద్ద నాగు, మహిళలు ,నాయకులు పాల్గొన్నారు.

## సమాజంలో మార్పు వచ్చినప్పడే కుల వివక్షత పోతుంది

- ఇండస్ట్రీయల్ చేర్ పర్సన్ నిర్మాలా జగ్గారెడ్డి,



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిది :** సమాజంలో మార్పు వచ్చినప్పడే కుల వివక్షత రూపుమాసిపోతుందని. దీనిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఇండస్ట్రీయల్ చేర్ పర్స న్ నిర్మాలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. , శ్రీ మహాత్మా బసవేశ్వరుని 892 జయంతోత్సవం సందర్భముగా నిర్మలా జగ్గారెడ్డి, ,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ,గంథలయ సంస్థ చేర్మేన్ అంజయ్య జిల్లా అదనపు కలెక్టర్ బి .చంద్రశేఖర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు బైపాస్ రోడ్డులో గల బసవేశ్వరుని విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరము కలెక్టరేట్ సమావేశ మందిరములో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఎ. జగదీష్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మహత్మ బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజలన చేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్బంగా నిర్మల జగ్గారెడ్డి, మాట్లాడుతూ సమాజ సేవ కోసము అహ్నరిశలు పాటు పడినటు వంటి వ్యక్తి బసవేశ్వరుడని తెలిపారు. వీరశైవ లింగాయత్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాధిక రమణి టిజిఓ జిల్లా అధ్యక్షడు, వేద్యనాథ్, వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు సిద్ధేశ్వర్ నర్సింలు రాజేశ్వర్ చంద్రశేఖర్, అరుణ, శారద మిగతా వీరశైవ లింగాయత్ సభ్యులు ,యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు, ముప్పరం ప్రకాష్, కెవిపియస్ అధ్యక్షుడు అతిమియల్ మాణిక్యం కల్లు గీత కార్మిక సంఘ కార్యదర్శి రమేష్ గౌడ్, డివియమ్‌సి మెంబర్ దుర్గప్రసాద్, బి.సి సంఘము అద్యక్షుడు ప్రభు గౌడ్, అనంతయ్య,రాంచెంద్రయ్య సంతోష్, పాటిల్ ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి , జిల్లా వసతి గృహ సంక్షేమాధికారులు ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం పదవి స్థాయిని దిగజార్చుతున్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

మాదాసు శ్రీనివాస్

**ప్రజాపక్షం/గజ్వేల్:** బసవ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తన పదవి స్థాయిని దిగజార్చుతున్నట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బసవ జయంతి, పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదల కార్యక్రమంలో పనికిరాని మాటలు మాట్లాడి రేవంత్ రెడ్డి తానింకా ప్రతిపక్షంలోనే ఉన్నాడనే భావనతో తన స్థాయిని తానే దిగజార్చుకుంటున్నాడని అన్నారు. అత్యంత గౌరవప్రదమైన స్థానాన్ని ప్రజలు రేవంత్ రెడ్డికి ఇచ్చినప్పటికీ ప్రజలకు అందించాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అటకెక్కించి కేవలం కేసీఆర్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. రజతోత్సవ సభ విజయవంతాన్ని జీర్ణించుకోలేని రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆదర్శ దైవంగా నిలిచిన కేసీఆర్ చావును కోరడం ఎంత మాత్రం తగదని వివరించారు.

## రేగోడు లో వైభవంగా బసవేశ్వర జయంతి



**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండల కేంద్రంలోని బుధవారం రేగోడు ఆయా గ్రామాల్లో బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహించారు అనంతరం బసవేశ్వర ని పటనికి పువ్వుల మలలువేసిభజనతో చేసుకుంటా శోభాయాత్ర నిర్వహించారు బసవేశ్వర ని విగ్రహానికి పువ్వుల మలలువేసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వీరశవ లింగాయత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బసవేశ్వర అడుగు జాడల్లో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

## బంగారు కలశం చేయించడంపై కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం గూడురు గ్రామం శ్రీగురుపీఠంలో నిర్మించే షిరిడిసాయిబాబా మందిర గోపురానికి బంగారు కలశాన్ని, బంగారు యంత్రాలను తమ సొంత ఖర్చులతో సమర్పిస్తానని హామీ ఇచ్చిన హైదరాబాద్‌కు చెందిన విజయ్ కుమార్, వనజ దంపతులను శ్రీగురుపీఠం చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్ సాయిబాబా జన్మస్థలం పత్రి నుంచి తెచ్చిన శాలువాలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గూడురులో నిర్మించే శ్రీగురుపీఠం చరిత్రలో మిగిలిపోనుందని, దాదాపు వంద సంవత్సరాల వరకు కలశాలు చెక్కు చెదరవని తెలిపారు. అదేవిధంగా విగ్రహప్రతిష్ట రోజు భక్తులకు విజయ్కుమార్వనజ దంపతులు అన్నప్రసాదవితరణ చేస్తామని హామీ ఇచ్చినట్టు ట్రస్టు చైర్మన్ తెలిపారు. త్వరలోనే శ్రీగురుపీఠంలోని శ్రీసాయిబాబా, శ్రీదత్తాత్రేయమహాస్వామి విగ్రహాల ప్రతిష్ఠకార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహిస్తామని శివకుమార్ గౌడ్ తెలిపారు. ఆయన వెంట పురోహితులు వామనశర్మ, శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నోముల హనుమంతు తదితరులు ఉన్నారు.

## అనంతసాగర్‌లో పహల్గామ్ మృతులకు నివాళి



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** జమ్ము కాశ్మీర్ లోని పిల్గామ్‌లో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన మారణ హోమాన్ని నిరసిస్తూ అనంత సాగర్‌లో కుల మతాలకు అతీతంగా క్యాండిల్ ర్యాటీ నిర్వహించారు. బుదవారం రాత్రి కొండాపూర్ మండల పరిదిలోని అనంతసాగర్ లోజమ్మూ కాశ్మీర లోని పహాల్గాం లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి గ్రామంలోని పలుకాలనీలా మీదుగా కుల మతాలకు అతీతంగా కోవోత్తుల ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులు జరిపిన దాడిలో చనిపోయిన వారికి గ్రమస్థులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు ( మే 1వ తేదినుంచి 31 వరకు ) జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిదులు ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు పబ్లిక్ మీటింగ్స్ ,సభలు, సమావేశాలు, నిర్వహించరాదని శాంతి భధ్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాధనానికి నష్టం కల్గించే ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘా నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబందిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పాఠశాల విద్యకోల్పోయిన వారికి కనీస అక్షర జ్ఞానాన్ని అందించాలి

-జిల్లా అధనపు కలెక్టర్ గరిమా అగర్వాల్




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** జిల్లాలో ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రగతి కార్యక్రమాలు అములులో ప్రథమస్థానంలో నిలిచేలా అధికారులు కృషిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమం, జిల్లా నీటి, పారుశుద్యం మిషన్ విధి విధానాలపై బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ దిశనిర్దేశనం చేశారు. పాఠశాల విద్యను కోల్పోయిన ప్రతి ఒక్కరికి అవగాహనతో చదవటం, రాయటం, అంకేల గుర్తించటం. కనీస సామార్థ్యలతో కూడిన లెక్కలు చేయటం, మొదలైన కనీస అక్షర జ్ఞానాన్ని అందించటమే ఉల్లాస్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఇందుకోసం జిల్లా కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరికి కనీస విద్య అవసరమైతే 5 మండలాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో కార్యక్రమాలను అమలు చేయటంతో పాటు విజయవంతం చేయటానికి ప్రణాళిక ప్రకారం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమాన్ని బడిబాటలో అనుసందానంగా నిర్వహించాలన్నారు. మొదట కనీస పాఠశాల విద్యను కోల్పోయిన 14 నుండి 15 సంవత్సరాలపై బడిన వారిని గుర్తించి వారి వివరాలు స్వచ్ఛంద బోధకుల ద్వారా ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ యాప్‌తో ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్య, సంఖ్య పరిజ్ఞానం, కీలకమైన జీవన నైపుణ్యాలను నేర్చుకోవటానికి కావల్సిన బోధన సామాగ్రిని అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లాలో నీరు, పారిశుద్య మిషన్పై సమీక్షించారు. జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ఓడిఎఫ్ ప్లస్‌గా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాలో మరుగుదొడ్లు గ్రామాల్లో టాయ్‌లెట్లు నిర్మించాలన్నారు.ఇంరమ్మ ఇండ్ల లో టాయ్‌లెట్లు నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలనవ్నారు. జనసందేహం అధికంగా ఉండేలా ప్రధాన కూడళ్లు, ఆ సుపత్రులు.బస్‌స్టాప్‌లు గుర్తించి అక్కడ కమ్యూనిటి టాయ్‌లెట్లు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాటంతో పాటు ఆ దిశగా పరిపాలన అనుమతులు పొంది వెంటనే పనులు గ్రౌండింగ్ జరిగేలా చూడాలన్నారు. పొలాల్లో పంట కోట అనంతరం మిగిలిన వాటిని రైతులు కాల్చకుండ చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఈఈ మిషన్‌భగీరథ గిరిధర్, జడ్పీ సీఈఓ రమేశ్, డిఆర్‌డిశ జైదేవ్, డిపిఓ దేవకిదేవి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, వయోజనవిద్యాధికారి రామేశ్వర్,జిల్లా వైద్యాధికారి. జిల్లా వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ బిక్ష కార్యక్రమంలో మాజి మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రసన్నంజయనేయ ఆలయంలో అక్షయ తృతీయ పురస్కరించుకొని జిల్లాలోని గణేశ్‌నగర్ ప్రసన్నంజనేయ ఆలయంలో హనుమాన్ స్వాముల బిక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. హనుమాన్ స్వాములతో కలసి బిక్ష చేశారు. అంతకముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నర్సాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో హరీష్‌రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో హరీష్‌రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

# ధనరాజ్ స్మారకార్థ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో జరుగుతున్న ధనరాజ్ స్మారకార్థ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఏడవ రోజుకు చేరుకున్నాయి.కాగా ఈ రోజు జరిగిన రెండు మ్యాచ్లో మరిమిట్ల టీం కోత్తగూడ టీమ్‌లు గెలుపోందగా మ్యాచ్లలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు నవీన్ సలీంలకు మాన్ ఆఫ్ దీ మ్యాచ్ అవార్డు అభించింది.

# చిట్యాల నూతన తహసిల్దారుగా ఇమమ్ బాబా షేక్

**ప్రజాపక్షం/చిట్యాల:** నూతన ఇంచార్జి తహశీల్దార్ గా ఎండి ఇమామ్ బాబా షేక్ బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో విధుల పట్ల బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ తాహశీల్దారుగా విధులు నిర్వహించిన నల్లబెల్లి హేమ లాంగ్ లీవ్ లో వెళ్లిపోగా, భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహించిన ఇమమ్ బాబా షేక్ చిట్యాల ఇంచార్జి తాహశీల్దారుగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి శంకుస్థాపన

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిలు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగానికి సేవలందించిన ఉపాధ్యాయుల సేవలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విశ్రాంతి పొందిన విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం ప్రత్యేకంగా నిర్మించబడుతున్న ఈ భవనం ఒక ప్రశాంతమైన వేదికగా మారుతుందన్నారు. మిత్ర సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆత్మీయ సదస్సులు నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య, జిల్లా కార్యదర్శి వి.సోమయ్య, మండల అధ్యక్షుడు ఇట్టె సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాకూబ్, కోశాధికారి విజయ్‌కుమార్, నాయకులు వెంకట్‌రెడ్డి, విశ్వనాథ చారి, రాజాలింగం, బాలాజీనాయక్, నర్సయ్య, సోమయ్య, కోటయ్య, సంజీవరెడ్డి, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, కోమ్మాలు నాయక్



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కోమ్మాలు నాయక్ గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ స్వామి తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో జీల్లా మండల నాయకులు ఎండి రసూల్ ఎలమందల శ్రీనువాస్ రాసమల్ల యాకయ్య సూర్య గంగయ్య వల్లెపు నాగరాజు సూర శ్రీను సునిల్ ఓర్సు రాజేందర్ పేరాల సురేందర్ వీరస్వామి సాంబయ్య కృష్ణ సమ్మయ్య తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసి కార్మికులు చేసిన పోరాటంలో భాగంగా వారికి మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న నేపథ్యంలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కోర్టుకు సిపిఐ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాలపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఆర్టీసి కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే అక్రమంగా కార్మికులు, వారికి మద్దతుగా నిలిచిన సిపిఐ శ్రేణులపై కేసులు పెట్టారన్నారు. ఆర్టీసి ఉద్యమంలో అనేక మంది కార్మికులు మరణించినా నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎటువంటి స్పందన లేదని, పైగా కార్మికులపై, మద్దతుదారులపైన అక్రమ కేసులు పెట్టారని ఆయన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిపై విమర్శలు చేశారు. దశలవారీ ఆందోళన నిర్వహించి ఆర్టీసి హక్కుల సాధించుకున్నామన్నారు. ఆనాటి నుంచి నేటి వరకూ ఆర్టీసి కేసులో కోర్టు చుట్టూ తిరుగుతూనే ఉన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్టీసి కార్మికులు, సిపిఐ శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అజయ్‌సారథిరెడ్డి కోరారు. కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, ఎండి మహమూద్, మంద శంకర్, జలగం ప్రవీణ్, మిర్యాల మల్లికార్జున్, ఎండి షంషీర్, ఎర్రోజు పద్మ, షరీఫ్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు




**ప్రజాపక్షం, తొర్రూరు :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోతుల వెంకటేశ్వర రెడ్డి పదవీ విరమణ కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని రెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు. వెంకటేశ్వర రెడ్డి, ఉర్మిళా దంపతులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం సహచర ఉద్యోగులు, స్థానికులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వెంకటేశ్వర రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి హాజరై సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వరరెడ్డి అంకితభావంగల ఉద్యోగి అని విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగి మంచి పేరు పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కరుణాకర్‌రెడ్డి, జగన్మోహన్, ఈఈలు కృష్ణారెడ్డి, రామాంజనేయులు, డీఈలు శ్రీనివాస్, అనూష, శ్రీనివాస్, ఉద్యోగులు మహిపాల్‌రెడ్డి, పులి ప్రభాకర్, బిక్షపతి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీశ్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక ప్రకటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క స్పందించి ఆదేశాలు ఇవ్వడం హర్షనీయం

వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి

**ప్రజాపక్షం/గూడూరు;**ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పత్రికా ప్రకటనలో కోరాగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శిశు సంక్షేమ వృద్ధుల వికలాంగుల శాఖ మంత్రి సీతక్క ఆ రీతీగా చర్యలు తీసుకోవడం హర్షణియమని మానుకోట విలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను ప్రజాప్రతినిధుల దగ్గరికి తీసుకెళ్తే వారు స్పందించి ఆదేశాలు ఇవ్వడం ఎంతో మంది వికలాంగు బ్రతుకులకు భరోసా నింపుతుందని అదే దిశగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్లడం హర్షనియమని అన్నారు.అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు ఐదు శాతం వర్తింప చేస్తానని మంత్రి చెప్పడం సంతోషంగా ఉందని అదేవిధంగా ప్రభుత్వమే భరించి ఆపరేషన్లు చేసేటట్లు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈసందర్భంగా మండల జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి మంత్రి దనసరి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.